# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
### నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

గురువారం | 04 ఏప్రిల్, 2024 | పేజీలు : 6




# మంచినీటి ట్యాంక్‌లో వానర కళేబరాలు

### భయాందోళనలో ప్రజలు
### నందికొండ మున్సిపాలిటీలో నీటిపై తేలాడిన కోతుల కళేబరాలు

**ప్రజాపక్షం/నందికొండ :** నందికొండ మున్సిపాలిటీ ఒకటవ వార్డు పరిధిలో స్థానిక విజయ విహార్ పక్కన ఉన్న మంచినీటి ట్యాంక్‌లో వానర కళేబరాలు దర్శనమిచ్చాయి. గత కొన్ని రోజులుగా ఇదే కలుషిత నీరు పట్టణంలో సరఫరా అవుతూ ఉండటం అదే నీరు స్థానిక ప్రజలు ఉపయోగించటం ఆ విషయం తెలుసుకున్న స్థానిక ప్రజలు ఒకేసారి భయాందోళనకు గురయ్యారు. ప్రజలు ఉపయోగించుకునే మంచినీటి ట్యాంక్‌లో వానరుల కళేబరాలు కనిపించడంతో ఆందోళనకు గురయ్యారు. గత కొన్ని రోజులుగా అట్టి ట్యాంక్ ద్వారా వచ్చే నీటినే తాగడంతో తమకు అంటు వ్యాధులు, అనారోగ్య సమస్యలు వస్తాయోమోనని భయం గుప్పిట్లో ప్రజలు ఉన్నారు. అయితే ట్యాంక్‌పై కోతులు నిత్యం ఆహారం కోసం వస్తూ పోతూ తమ విన్యాసాలు చేసుకుంటూ ఉండటంతో ట్యాంక్‌పై మూతలుగా ఉంచిన రేకుల నుంచి లోపల పడి ఉంటాయని ప్రజలు భావిస్తున్నారు. లోపల పడిపోయిన కోతులు బయటికి రాలేక అందులోనే మృతి చెందినట్లు అక్కడ పరిస్థితి చూస్తే అర్థమవుతుంది. సుమారు 30 నుండి 40 వరకు వానర మృతదేహాలు నీటిలో తేలుతూ ఉండటంతో వాటిని బయటికి తీసే ప్రయత్నం మున్సిపల్ సిబ్బంది చేస్తుంటే చుట్టుపక్కల ఉన్న కోతులు సిబ్బందిపై దాడి చేయడంతో భయపడిపోయారు. ప్రతిరోజు నందికొండ మున్సిపాలిటీ పరిధిలో కోతుల బెడద ఎక్కువ కావడంతో అందులో వేసవికాలం కావడంతో వాటికి మీరు దొరక్క ఇలా ఇంటిపైన ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకుల పై, అదేవిధంగా మున్సిపాలిటీ వాటర్ ట్యాంకులలో దిగి జలకాలాడటం వాటికి ఇది రోజు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుంది. ఈ విషయంలో సంబంధిత అధికారులు స్థానిక శాసనసభ్యులు చొరవ తీసుకొని ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కోతుల బెడదను నివారించవలసిందిగా కోరుకుంటున్నారు.



# దొరికిన ఆభరణాల దొంగలు

### రూ.3.50 లక్షల విలువ గల ఆభరణాలు, రూ.41 వేల నగదు స్వాధీనం
### నకిలీ ఆభరణాలు చేస్తే నేరస్థులే : ఎస్‌పి చందనా దీప్తి

**ప్రజాపక్షం/నల్లగొండ :** జిల్లాలోని పలు ప్రాంతాలలో దేవాలయాల్లో దొంగతనం చేస్తూ పోలీసులను తప్పించుకొని తిరుగుతున్న దొంగను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు జిల్లా ఎస్‌పి చందనా దీప్తి తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ పట్టణంలోని ఐకాన్ ఆసుపత్రిలో నైట్ వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న గొల్లగూడెంకు చెందిన కమ్మంపాటి బుచ్చయ్య గత 2018 లో దొంగతనం కేసులో అరెస్టై కొన్ని నెలల పాటు జైలు జీవితం అనుభవించి మళ్లీ తన బుద్ధి మార్చుకోకుండా చండూరు మండలంలోని సుబ్రహ్మణ్య స్వామి ఆలయం, ఉడుతలపల్లి గ్రామంలోని కోదండరామ స్వామి ఆలయం, తేరటిపల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మి గాంధీ చెన్నకేశ్వర స్వామి ఆలయం, మునుగోడులోని కనకదుర్గమ్మ ఆలయంతో పాటు నల్లగొండ పట్టణంలోని గంధవారిగూడెంలో ఉన్న కనకదుర్గమ్మ, కతాల్‌గూడెంలోని ఆంజనేయ స్వామి గుడిలో గత కొంత కాలంగా తరచూ దొంగతనాలకు పాల్పడుతూ ఆలయంలో దొంగిలించిన వెండి, బంగారు ఆభరణాలు తన ఇంట్లో దాచుకొని తన అవసరాల కోసం పట్టణంలోని గొల్లగూడకు చెందిన కూరెళ్ల సత్యనారాయణ జ్యూవలరీ షాప్ యజమానికి విక్రయించాడు. మిగతా ఆభరణాలు చండూరు మీదుగా హైదరాబాద్‌కు విక్రయించేందుకు తీసుకెళ్తుండగా కస్తాల రోడ్డు చండూర్‌లో పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా అనుమానస్పదంగా కనిపించిన బుచ్చయ్యను తనిఖీ

తరువాయి 2లో



# సిఎంఆర్ బకాయి మిల్లర్లకు ధాన్యం కేటాయింపు లేనట్లే !

### 38 మిల్లులకే కేటాయిస్తామంటున్న అధికారులు
### అందరికి కేటాయించాలంటూ రైస్ మిల్లర్ల పట్టు



**ప్రజాపక్షం/సూర్యాపేట ప్రతినిధి:** సిఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) బకాయి ఉన్న మిల్లర్లకు ఈ యాసంగి సీజన్ లో ధాన్యం కేటాయింపులు లేవని పౌరసరఫరాల శాఖ అధికారులు చెప్తున్నారు. గత యాసంగి సీజన్‌లో జిల్లాలో 60 మిల్లులకు ధాన్యం కేటాయించిన అధికారులు ఈ సీజన్‌లో మాత్రం కేవలం 38 మంది రైస్ మిల్లర్లకు మాత్రమే ధాన్యం కేటాయించనున్నట్లు సూత్రప్రాయంగా చెప్పడ జరిగింది. మిల్లర్స్ అసోసియేషన్ నాయకులు మాత్రం మొత్తం 60 మందికి పైగా మిల్లర్లకు ధాన్యం కేటాయించాలంటూ అధికారులకు జాబితాను అందజేశారు. కాని అధికారులు మాత్రం గత రెండు సీజన్‌లలో కేటాయించిన ధాన్యానికి సంబంధించిన సిఎంఆర్ అప్పగిస్తేనే తిరిగి కేటాయిస్తామని తెల్చి చెప్పారు. యాసంగి సీజన్‌లో రైతులు జిల్లా వ్యాప్తంగా 385459 ఎకరాలలో వరిని సాగు చేయగా 3.55లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి రానుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచన వేశారు. దీనికి అనుగుణంగా రైతులు పండించిన పంటలను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వ ఆదేశాలతో అధికారులు జిల్లాలో 221 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఏప్రిల్ 1వ తేదీ నుండి ప్రారంభమయ్యాయి. రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి నధాన్యాన్ని ఆయా మిల్లులకు కేటాయించేందుకు అధికారులు కసరత్తు ప్రారంభించారు. సూర్యాపేట జిల్లాలో రైస్ మిల్లర్స్ రెండుగా విడిపోయి ఎవరికి వారు ధాన్యం కేటాయించాలంటూ తమ సిఫారస్సు లేఖలను పౌర సరఫరాల శాఖ అధికారులకు అందజేశారు. గత సీజన్‌లో జిల్లాలో మొత్తం 60 మిల్లులకు అధికారులు ధాన్యం కేటాయించగా అదే స్థాయిలో ఈ యాసంగి సీజన్‌లో కూడా ధాన్యం కేటాయించాలని మిల్లర్లు అధికారులను కోరుతున్నారు. కాని అధికారులు మాత్రం గత యాసంగి, ఖరీఫ్‌కు సంబంధించి మిల్లర్లకు కేటాయించిన ధాన్యం సిఎంఆర్‌ను

తరువాయి 2లో

# పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్:** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా వ్యాప్తంగా అన్ని కేంద్రాలను ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఆరబెట్టిన నైణ్యమైన ధాన్యం తీసుకవచ్చి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని అన్నారు. రైతులు సలహాలు, సూచనల కోసం కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం 628149 2368ను సంప్రదించాలని కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు నిర్వహకులు మౌళిక సదుపాయాలు కల్పించాలని, టార్పాలిన్, పాడి క్లినర్, తేమశాతం మిషన్లు, గన్ని బ్యాగులను అందుబాటులో ఉంచాలని సూచించారు.



## ఉపాధిహామీ కూలీలకు ఒఆర్‌ఎస్ పంపిణీ



**ప్రజాపక్షం/గరిడేపల్లి :** జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ ఆదేశాల మేరకు మండలంలోని పొనుగోడు గ్రామంలో ఉపాధిహామీ కూలీలకు ఒఆర్‌ఎస్, తాగునీటిని మండల తహసీల్దార్ కవిత, ఎంపిడివో వనజలు, ఎంపివో మౌలానాలు అందచేశారు. కార్యక్రమంలో ఎపిఒ సురేష్, పంచాయతీ కార్యదర్శి సైదులు, ఫీల్డ్ అసిస్టెంట్ నాగయ్య,ఉపాధి మేట్లు, గ్రామంచాయతీసిబ్బంది, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటా



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటామని కటికం జోగయ్య ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయులు కటికం వేణు అన్నారు.బుధవారం మండలంలోని పొనుగోడు గ్రామానికి చెందిన షేక్ సలీమ్ మరణించడంతో వేణు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.3వేల నగదు, బియ్యం, నిత్యవసరాలను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో కష్టాల్లో ప్రతి పేద కుటుంబానికి కె.జె ఫౌండేషన్ అండగా ఉంటుందన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోడి మల్లయ్య, యేడిపాల సత్యనారాయణరెడ్డి,ఆవుల నాగయ్య,అలుగుబెల్లి దేవిరెడ్డి,పోలంపల్లి సైదులు,చామకూరి గురుస్వామి, చామకూరి సుధాకర్,మంగ ప్రభాకర్,చామకూరి వెంకన్న ,బత్తిని ప్రశాంత్,మచ్చ లింగస్వామి,అనంతు నవీన్,షేక్ ఫయాజ్ పాల్గొన్నారు.

## ఆభరణాల దొంగలు

(మొదటిపేజీ తరువాయి)

చేస్తుండగా స్వామివారికి సంబంధించిన ఆభరణాలు కనిపించడంతో అతన్ని అదుపులోకి తీసుకొని విచారించగా పలు దేవాలయాల్లో దొంగతనాలు చేసినట్లు ఒప్పుకున్నాడని తెలియజేశారు. అతని వద్ద 3.462 కిలోల వెండి, 4 గ్రాముల బంగారం, రూ.41 వేల నగదు, మొత్తం రూ.3.50 లక్షలతో పాటు మోటార్ సైకిల్, ఇనుపరాడ్డు, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. దేవాలయంలో దొంగిలించిన ఆభరణాలను కొనుగోలు చేసిన కూరెళ్ల సత్యానారాయణపై కూడా కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. ఇట్టి కేసును డిఎస్‌పి కె.శివరాంరెడ్డి పర్యవేక్షణలో ఛేధించిన చండూర్ సిఐ వెంకటయ్య, సిసిఎస్ సిఐ మహా లక్ష్మయ్య, ఎస్‌ఐ సురేష్, పోలీసు సిబ్బందిని ఎస్‌పి అభినందించారు.

# దళిత స్మశానవాటికకు కాంపౌండ్‌వాల్ నిర్మించాలని మంత్రికి వినతి



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** మండలంలోని పెంచికల్‌దిన్నె గ్రామంలోని వంద సంవత్సరాల క్రితం పైబడిన దళిత స్మశానవాటికకు కాంపౌండ్ వాల్ నిర్మించి అట్టి భూమిని పరిరక్షించాలని కోరతూ రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వుట్కూరి భార్గవ్ సైదులు బుధవారం వినతిపత్రాన్ని అందచేశారు.ఈ సందర్భంగా భార్గవ్‌సైదులు మాట్లాడుతూ గ్రామంలో దళిత స్మశానవాటిక అన్యాక్రాంతమవుతుందని ఉన్నతాధికారులకు పలుమార్లు వినతిపత్రం అందచేసిన స్పందించలేదని ఆయన అన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కందుల మురళి, వల్దాసు వేణు, కొత్తపల్లి ఏసు, సిద్ధపంగ సైదులు, సిద్ధపంగ ఆర్.కె, సిద్ధపంగ మట్టయ్య, జీవన్,రాజేష్,రాము,అఖిల్,గదగంటి రాములు, సైదులు, ఎడవల్లి శ్రీను, దుబాయ్ శ్రీను, గజగంటి శ్రీను, కందుల సైదులు, కందుల కృష్ణ పాల్గొన్నారు.

# సీజ్ చేసిన వాటికి రశీదులు అందించాలి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్ వెంకట్రావ్




**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** లోకసభ ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా సీజింగ్ చేసి వాటికి తప్పకుండా రశీదులు అందించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్ఫరెన్స్ హాల్‌లో ఇంటెలిజెన్స్ కమిటీ సమావేశం ని ర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకర్లు డిపాజిట్ లావాదేవీలు, బ్యాంక్ లావాదేవీలు రూ.5లక్షల నుండి 10 లక్షల వరకు జరిగే వాటిపై ఘట్టి నిఘా ఉంచాలని అన్నారు. రోజు వారి నివేదికను ఎప్పటికప్పుడు అందించాలని సూచించారు. ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి టీములు నిరంతరం ముమ్మర తనిఖీలు చేయాలన్నారు. చె క్ పోస్టుల వద్ద తనిఖీలు స్వాదీనం చేసుకున్న వాటికి తప్పకుండా రశీదు అంజేయాలని, బాదితులు ఇబ్బందులు పడకుండా ఆదారాలు చూపితే అందజేయాలని సూచించారు. ఎక్సైజ్ శాఖ టీమ్స్ అక్రమ మద్యం సిజింగ్ చేయుటకు తనిఖీలు ముమ్మరంగా చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో మోడల్ కోడ్‌ను పకడ్బందిగా అమలు చేయాలని అన్నారు. పట్టుకున్న అక్రమ మద్యం, నగదు, బంగారం, వెండితో పాటు ఇతర వస్తువులకు బాధితులు ఆదారాలు చూపితే గ్రీవెన్స్ కమిటీ పరిశీలించిన అనంతరం 24 గంటల లోపు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత, అదనపు ఎస్‌పి నాగేశ్వర్ రావు, జెడ్‌పి సిఇవో అప్పారావు, ఎక్సైజ్ పర్యవేక్షకులు లక్ష్మ ణ్ నాయక్, డిఎఫ్‌వో సతీష్ కుమార్, ఇన్‌కం టాక్స్ అధికారి, డిసివో పద్మ, లిడ్ బ్యాంక్ మేనేజర్ బాపూజీ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాసరాజు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇవిఎమ్స్ మొదటి ర్యాండమైజేషన్ పూర్తి



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్:** లోకసభ ఎన్నికల నేపద్యంలో ఈవిఎమ్స్ మొదటి ర్యాండమైజేషన్ పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ రెవెన్యూ బిఎస్ లతతో కలిసి ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని నాలుగు అసెంబ్లీ సెగ్మెంట్ల బియు 1500, సియులు 1500, వివిఫ్యాట్స్ 1680 మొత్తం 4680 ఓటింగ్ యంత్రాల ర్యాండమైజేషన్ ప్రక్రియ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పూర్తి చేసినట్లు తెలిపారు. జిల్లాలోని సిజింగ్‌ను పకడ్బందీగా చేపదుతున్నట్లు చెప్పారు. జిల్లాలోని చెక్ పోస్టుల ద్వారా ఎక్కువ మొత్తంలో నగదు, బంగారం, వెండి పాటు ఇతర వస్తువులను సిజింగ్ చేస్తున్నట్లు తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ఈనెల 24 వరకు అందరు దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. 85 సంవత్సరాలకుపైబడి 40శాతం అంగవైక్యం ఉన్న వారికి హోమ్ ఓటింగ్ చేపదుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సిఇఓ అప్పారావు, డిఎఫ్ఓ సతీష్ కుమార్, డిఆర్‌డివో మధుసూదన్ రాజు, ఆర్‌డిఓలు వేణు మాధవ్, సూర్యనారాయణ, శ్రీనివాస్, రాజకీయ పార్టీల ప్రతినిధులు చకిలం రాజేశ్వర్ రావు, సత్యనారాయణ, స్టాలిన్, ఎన్నికల పర్యవేక్షకులు శ్రీనివాసరాజు, సుదర్శన్ రెడ్డి, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ బకాయి మిల్లర్లకు ధాన్యం కేటాయింపు లేనట్లే !

(మొదటిపేజీ తరువాయి)

ప్రస్తుతానికి అప్పగించలేదు. అధికారులు ఎన్నిసార్లు నోటీలు జారీ చేసిన చర్యలు తీసుకుంటామని చెప్పినప్పటికి మిల్లర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు వస్తున్నారు. దీంతో ఈ సీజన్‌లో కేవసం 38 మిల్లులకు మాత్రమే కేటాయిస్తామని అధికారులు చెప్తున్నారు. జిల్లా వ్యాప్తంగా గత రెండు సీజన్లకు సంబంధించి బకాయి పెండింగ్‌లో ఉండగా గత వానాకాలం సంబంధించి మిల్లర్ల వద్ద ఉన్న ధాన్యానికి సిఎంఆర్ ఇవ్వకపోవడంతో టెండర్ ప్రక్రియ ద్వారా ప్రభుత్వం తిరిగి తీసుకుంది. యాసంగికి సంబంధించి బకాయిలు పెండింగ్‌లో ఉంది. మిల్లర్లు మాత్రం ఈ సీజన్‌లో తమందరికి ధాన్యం కేటాయించాలని పట్టుపడుతున్నారు. అధికారులు మాత్రం ఈ బకాయి చెల్లించిన తరువాతనే ధాన్యం కేటాయింపులు చేస్తామని తెల్చి చెప్పారు.

## ఆధార్ సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/నేరేడుచర్ల :** ఆధార్ అప్‌డేట్ సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎస్‌ఐ అజ్మీరరవీందర్‌నాయక్ అన్నారు. బుధారం పట్టణలోని పోస్ట్‌ఆఫీస్‌లో ఆయన ఆధార్ సేవలను వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలందరికి ఆధార్‌కార్డు ఎంతో ముఖ్యంగా మారిందన్నారు. ఎలాంటి సేవలు వినియోగించుకోవాలన్నా,ప్రభుత్వ పథకాలు అమలుకావాలన్నా ఆధార్ తప్పనిసరి అయిందన్నారు.మండల పరిధిలోని ప్రజలందరూ పోస్టాఫీస్‌లో ఏర్పాటు చేసిన ఆధార్‌సెంటర్‌లో ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పోస్ట్‌ఆఫీస్ అధికారులు వీరారెడ్డి, దయాకర్, ఆధార్ నిర్వాహకుడు సురేష్, పోస్ట్‌ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే రైతులు తీసుకురావాలి



**ప్రజాపక్షం/చివ్వెంల:** రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకరావాలని ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వహకులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఐలాపురం, రోళ్ళబండతండా, వాల్యాతండా, లక్ష్మీనాయక్ తండా, భద్యతండా, అక్కలదేవిగూడెం, మొదిన్‌పురం, తిమ్మాపురం, తుల్జారావుపేట, దురాజ్‌పల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు కేంద్రానికి 17శాతం తేమ ఉన్న ధాన్యాన్ని తీసుకవచ్చి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని అన్నారు. దళారి వ్యవస్థను నమ్మవద్దని రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో ఆయా కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలందరూ సహకరించాలి

**ప్రజాపక్షం/కోదాడ :** పార్లమెంట్ ఎన్నికలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రజలందరూ సహకరించాలని పట్టణ సిఐ రాములు తెలిపారు. బుధవారం పట్టణంలోని పోలీస్టేషన్ నుండి రంగాథియేటర్, సూర్యాపేట రోడ్డు వరకు కేంద్ర పోలీసు బలగాలు సిఐఎస్ఎఫ్, రాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలతో కవాతు నిర్వహించారు. అనంతరం రంగాథియేటర్ ఆవరణలో ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీసులకు తగిన సలహాలు, సూచనలు అందచేశారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో పట్టణ ఎస్‌ఐ రంజిత్‌రెడ్డి, ఏఎస్‌ఐ వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ హుస్సేన్‌గౌడ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# నేడు డిండికి జానారెడ్డి

ప్రజాపక్షం/డిండి : గురువారం డిండి మండల కేంద్రానికి మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి, దేవరకొండ ఎంఎల్‌ఎ నేనావత్ బాలునాయక్ రానున్నారని పార్టీ మండల సమావేశంలో పాల్గొని పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో దిశ నిర్దేశం చేయనున్నారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ నుండి మండలంలోని నాయకులు భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించనున్నట్లు సమాచారం.

## ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న కాలేజీలపైన చర్యలు

ఎఐఎస్ఎఫ్ డిమాండ్



ప్రజాపక్షం/చండూరు : 2024–25 సంవత్సరానికి గాను ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న కార్పోరేట్ జూనియర్ కళాశాల లపైన చర్య లు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి సమైఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు బరిగెల వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పదవ తరగతి పరీక్ష ఫలితాలు రాక ముందే నిబంధనలకు విరుద్ధం గా అప్పుడే కార్పోరేట్ జూనియర్ కళాశాల యాజమాన్యాలు ముందస్తు అడ్మిషన్లు నిర్వహించడం సరికాదని హెచ్చరించారు. విద్యార్థు ల తల్లిదండ్రులకు ముందు అడ్మిషన్లు తీసుకుం టే ఫీజులో రాయితీ ఇస్తామని ఎరచూపి అడ్మిషన్లు చేయడం సరైనది కాదని వెంకటేష్ అన్నారు.

## అంగన్‌వాడి కేంద్రాలలో ఇసిసిఇ డే



ప్రజాపక్షం/వేములపల్లి:మండలంలోని వేములపల్లి , సల్కునూరు గ్రామాలలో అంగన్వాడీ కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్యా చిన్నారులకు ప్రతిరోజు చేసే కార్యక్రమాలతో పాటు ఈ పద్ధతి ద్వారా పదాలను నేర్పిస్తామని అన్నారు. పిల్లలకు ఊర్లలోని ఇల్లులు ఇళ్ల వరుసలు పాలాలలోని పక్షులు, జంతువులను చూపించి అవగాహన కల్పిస్తామని అన్నారు.ఈ సందర్భంగా వేములపల్లి అంగన్వాడీ టీచర్ జయమ్మ మాట్లాడుతూ ఏప్రిల్ నెలలో ప్రతి ఇల్లు తిరిగి ఎత్తు బరువు తూచి అవసరమైన సలహాలు ఇస్తామని విస్సన్ మెంట్ కార్డ్స్ ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమాదేవి, సంధ్యారాణి ,జ్యోతి, చిన్నపిల్లల తల్లులు పాల్గొన్నారు.

## లారీ ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాపక్షం/కొండమల్లేపల్లి : లారీ ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన మంగళవారం రాత్రి మండల పరిధిలోని చిన్నఅడిశర్లపల్లి గ్రామ సమీపాన జరిగింది. గుర్రంపోడు మండలం షాకాజీపురానికి చెందిన శిరబోయిన లింగయ్య(55) సాగర్ నుండి కొండమల్లేపల్లికి వస్తూ మార్గం మధ్యలో తను ప్రయాణిస్తున్న బస్సు చిన్నఅడిశర్లపల్లి శివారులో ఆపగా మూత్ర విసర్జన కొరకు రోడ్డు దాటుతుండగా అదే సమయంలో అతివేగంగా వచ్చిన లారీ లింగయ్యను ఢీ కొనగా తల పగిలి అక్కడికక్కడే మరణించాడని ఎస్ఐ రామ్మూర్తి తెలిపారు. మృతుని కుమారుడు వెంకటయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# ప్రజలను తప్పుదోవ పట్టించడమే కెసిఆర్ నైజం

కెసిఆర్, కెటిఆర్, హరీష్‌రావులు జైలు కెళ్ళడం ఖాయం: ఎంఎల్ఎ బాలునాయక్



ప్రజాపక్షం/దేవరకొండ : విద్యుత్, త్రాగునీటి సమస్యపై మాజీ సిఎం కెసిఆర్, మాజీ మంత్రులు హరీష్‌రావు, కెటిఆర్ ప్రజలపై తప్పుడు ఆరోపణలతో విష ప్రయోగం చేస్తున్నారని తెలంగాణ ప్రజలు కెసిఆర్, బిఆర్ఎస్ పార్టీని నమ్మే పరిస్థితిలో లేరని దేవరకొండ ఎంఎల్ఎ నేనావత్ బాలునాయక్ అన్నారు. బుధవారం ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బాలునాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం పడిపోయిన నాటి నుండి ఇంత వరకు ప్రజల్లోకి రాని కెసిఆర్ కేవలం పార్లమెంట్ ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని నిరాధార ఆరోపణలు చేస్తున్న తీరును ఖండిస్తున్నామన్నారు. ఇప్పటికైనా కెసిఆర్‌కు ప్రతి పక్ష హోదా, ప్రజలను కలిసే అవకాశం ఇచ్చింది సిఎం రేవంత్‌రెడ్డి అని అన్నారు. ఉద్యమ నాయకుడు, అపార అనుభవం ఉందనే కెసిఆర్ చిల్లర రాజకీయాలకు పూనుకోవడం సబబు కాదని అన్నారు. రాష్ట్రంలో విద్యుత్ సమస్య తీవ్రంగా ఉన్నట్లు సృష్టిస్తున్నారన్నారు. ఎక్కడ కరెంట్ పోవడం లేదని బాలునాయక్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది కరువు వచ్చిందని కెసిఆర్ మాట్లాడడం సిగ్గుచేటన్నారు. డిసెంబర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందని రాష్ట్రంలో కరువును, అప్పును బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చి పోయిన విషయం కెసిఆర్‌కు తెలియదా అని ప్రశ్నించారు. నాగార్జునసాగర్‌లో ఎన్నికలకు ముందే డెడ్‌స్టోరేజ్‌కు వాటర్ వెళ్ళిన విషయం తెలిసి చిల్లర రాజకీయాలు చేయడం కెసిఆర్‌కే దక్కిందని అన్నారు. 80వేల కోట్ల విద్యుత్ బకాయిలు ఉన్నాయని, సిఎం, డిప్యూటి సిఎం సమన్వయంతో విద్యుత్ సమస్యలు లేకుండా చూస్తున్నారని, నల్గొండ జిల్లా కరువుకు బిఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని ఎస్ఎల్‌బిసి, డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేయకుండా కాలయాపన చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు. ఎస్ఎల్‌బిసి, డిండి పూర్తి అయితే దేవరకొండ, మునుగోడు, నల్గొండ ప్రాంతాలు సాగు, తాగు నీటికి డోకా ఉండేది కాదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో 14 స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకొనుందని, నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి 5లక్షలపై చిలుకు ఓట్ల మెజార్టీతో గెలవబోతున్నారని అన్నారు. కాళేశ్వరం స్కాంలో హరీష్‌రావు, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కెసిఆర్, కెటిఆర్‌లు జైలుకు వెళ్ళడం ఖాయం అని అన్నారు. ఈ సమావేశంలో చందంపేట మండల జెడ్‌పిటిసి బుజ్జి, నల్గొండ పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్, పిఎసిఎస్ చైర్మన్ శ్రీశైలం, యువజన కాం గ్రెస్ అధ్యక్షులు హరికృష్ణ, వెంకటేశ్వర్లు, లక్పతి, నరేందర్, పాలెంక తదితరులు ఉన్నారు.

# భగత్ ఇల్లు కాదు.. ప్రభుత్వ గృహమే

మాజీ ఎంఎల్ఎ అవగాహనరాహిత్య మాటలు మానుకోవాలి : కర్నాటి లింగారెడ్డి



ప్రజాపక్షం/నందికొండ : నందికొండ మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి ఎంఎల్ఏ ప్రభుత్వ గృహాన్ని తన ఇల్లుగా భావించి మాజీ ఎంఎల్ఏ నోముల భగత్ ప్రభుత్వం, అధికారులపై అవగాహనరాహిత్యంగా మతిభ్రమించి మాట్లాడుతున్నారని టిపిసిసి సెక్రటరీ కర్నాటి లింగారెడ్డి అన్నారు. బుధవారం తన నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశములో ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని ఈఈ/19 నెంబర్ గల ప్రభుత్వ గృహంలో ఉంటున్న నోముల భగత్ మాజీ ఎంఎల్ఏ కావడంతో ఖాళీ చేయించడం జరిగిందని, ఇందులో ఎలాంటి రాజకీయ దురుద్దేశం లేదని పేర్కొన్నారు. ఇట్టి గృహం కేవలం నాగార్జున సాగర్ నియోజకవర్గ ఎంఎల్ఏ క్యాంపు ఆఫీస్‌గా పరిగణించబడుతుందని దానిలో కేవలం స్థానిక ఎంఎల్ఏ మాత్రమే విధులు నిర్వహించాల్సి ఉంటుందనే విషయం భగత్ మరిచిపోవడం సరికాదన్నారు. అది ఎవరి వ్యక్తిగత నివాసం కాదని అది ఎవరైనా ఎంఎల్ఏ పదవి కాలం ముగిసిన తర్వాత ఆ క్యాంపు కార్యాలయాన్ని ప్రస్తుత ఎంఎల్ఏ విధి నిర్వహణకు కార్యాలయాన్ని అప్పగించాలి కానీ మాజీ ఎంఎల్ఏ భగత్ కుమార్ ఆ గృహంలో ప్రభుత్వానికి విరుద్ధంగా తమ పార్టీ కార్యకలాపాలను నడిపిస్తూ కాలయాపన చేస్తున్న విషయాన్ని గుర్తించి రెండు సార్లు ఎన్ఎస్‌పి అధికారులు ఖాళీ చేయాలని నోటీసులు జారీచేసిన కూడా అహంకార పూరితంగా ప్రవర్తిస్తున్న సందర్భంలో ఆర్‌డిఓ స్థాయి అధికారులు చట్ట ప్రకారం ఖాళీ చేయించడం జరిగిందని అందుకు సంబంధించిన పత్రాలు తమ వద్ద ఉన్నాయని అన్నారు. తనకు ఎన్ఎస్పి అధికారులు ఇచ్చిన అలాట్మెంట్ పేపర్లలో ఎక్కడ కూడా తన పేరు కానీ తన తండ్రి నోముల నరసింహా పేరు గాని లేదని ఆ అలాట్మెంట్ పేపర్లలో పూర్తిగా ఎంఎల్ఏ క్యాంపు ఆఫీస్ అని రాసి ఉన్నదని అన్నారు. ఆ గృహానికి తన సొంత ఖర్చులను 80 లక్షలు ఖర్చు చేసాడు అనటం సత్య దూరమని ఆ ఇంటికి పూర్తి ఖర్చులను కలెక్టర్ నిధుల నుంచి అదేవిధంగా ప్రభుత్వ నిధుల నుంచి జారీ చేయడం జరిగిందని అన్నారు.కానీ నేను నివాసముంటున్న ఇల్లు నా పేరు మీద ఎన్ఎస్పి అధికారులు 1993 లో తన పేరు మీద అలాట్ చేసారని నేను నివాసముంటున్న ఇల్లు నాది కాదు అనటం హాస్యాస్పదమని అన్నారు. అది నా సొంత ఇల్లు కాబట్టి 59 జీవో ప్రకారం దానిని సొంతం చేసుకోవడం జరిగిందని అదే గృహం భగత్ పేరు మీద ఉంటే మరి అతను ఎందుకు 59 జీవో ప్రకారం దరఖాస్తు చేసుకోలేదని నిలదీశారు. విలేకరుల సమావేశంలో శంకర్ నాయక్, శేఖర్ రెడ్డి, ఉంగరాల శీను, కౌన్సిలర్లు ఈర్ల రామకృష్ణ,మంగతా నాయక్, మోహన్ నాయక్ పాల్గొన్నారు.

# వేసవికాలంలో బాటసారుల దాహార్తి తీర్చడం అభినందనీయం



ప్రజాపక్షం /నల్లగొండ టౌన్ : వేసవికాలంలో సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రానికి వస్తున్న బాటసారుల దాహార్తి తీర్చడం అభినందనీయం అని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.నల్లగొండ పట్టణంలోని గడియారం సెంటర్‌లో క్రెడాయి అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పట్టణ ప్రజలకు వేసవికాలంలో దాహార్తి తీర్చాలని ఉద్దేశంతో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో పట్టణంలో ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నామని ప్రతి ఒక్కరికి మంచినీరు అందించాలని ఉద్దేశంతో ప్రతిరోజు మున్సిపాలిటీలో పరవెక్కిస్తున్నామని అన్నారు.ప్రజలు చలివేంద్రాన్ని చక్కగా సద్వినియోగం చేసుకోవాలని మంచినీటిని పొదుపుగా వాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్రెడాయి సంస్థ చైర్మన్ బండారు ప్రసాద్, జనరల్ సెక్రెటరీ ఆమంచి రాజలింగము, కోశాధికారి నాంపల్లి మనోహర్ , సంస్థ అడ్వైజర్స్ దూదిపాల వెంకటరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ దిండిగాళ్ల రమేష్, బీరం కరుణాకర్ రెడ్డి, సభ్యులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, మామిడి శ్రవణ్ కుమార్, చిట్టిమల్ల జానయ్య, కర్నాటి విష్ణు,ఆర్టిసి అధికారులు, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

# విజయ సంకల్ప సమావేశానికి వెళ్ళిన బిజెపి నాయకులు



ప్రజాపక్షం/కొండమల్లేపల్లి : బుధవారం నల్గొండ జిల్లా కేంద్రంలో భాజాపా నిర్వహించిన విజయ సంకల్ప బూత్ అధ్యక్షుల సమావేశానికి భాజాపా మండల అధ్యక్షుడు బొడిగె సాంబశివగౌడ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు తరలివెళ్ళారు. ఈ సందర్భంగా సాంబశివగౌడ్ మాట్లాడుతూ కేంద్రంలో వరుసగా మోడీ నాయకత్వంలో భాజాపా ప్రభుత్వం ఏర్పడుతుందని అన్నారు. సభకు తరలిన వారిలో భాజాపా మండల ఉపాధ్యక్షులు కుంభం యాదగిరిగౌడ్, పాక నగేష్, బాబులాల్, వరికుప్పల వెంకటయ్య, బొడ్డుపల్లి అంజి, ముచ్చర్ల వెంకటయ్య, అంజినాయక్, మోహన్, రమావత్ విజయ్ కుమార్, శివలాల్ చౌహాన్, తారయ్య, శ్రీను, జహీర్, సయ్యద్ అలి, రమేష్‌నాయక్, పర్వ్య తదితరులు ఉన్నారు.

# ఇవిఎంల రాండమైజేషన్ ప్రక్రియలో సందేహాలను నివృత్తి చేసుకోవాలి



ప్రజాపక్షం /నల్లగొండ : ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవిఎం) రాండమైజేషన్ కార్యక్రమాన్ని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన తెలిపారు. ఈవిఎంల రాండమైజేషన్ ప్రక్రియలో ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే నివృత్తి చేసుకోవాలని ఆమె రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. లోకసభ ఎన్నికల నిర్వహణలో భాగంగా బుధవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల రాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటుచేసిన ఈవిఎంల గోడౌన్‌ను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఓపెన్ చేసి ఈవిఎంలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అడిషనల్ కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచందర్, ఈవిఎంల నోడల్ ఆఫీసర్ పులిచింతల స్పెషల్ కలెక్టర్ నటరాజ్,6 నియోజకవర్గాల ఏఆర్వోలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు లింగస్వామి, జాలకంటి సైదిరెడ్డి, బక్క పిచ్చయ్య, చాంద్ పాషా,ఆమ్ యారా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సిఇఒ నాగయ్య



ప్రజాపక్షం/గుండాల : యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల పరిధిలోని బ్రహ్మణపల్లి, అనంతారం, సుద్దాల, తుర్కలషాపురం, పెద్దపడిశాల, వస్తాకొండూరు గ్రామాలలోని పిఏసిఎస్ కేంద్రాలలో బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన పిఏసిఎస్ సిఇఒ నాగయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని మద్దతు ధరలను పొందాలని, రైతులు తేమ శాతాన్ని చూసుకొని కేంద్రాలకు తీసుకువచ్చి అమ్ముకోవాలని తెలిపారు. రైతులు దళారులను నమ్మకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకొని వచ్చి అమ్ముకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ మండల అధికారి లావణ్య, ఏఈవోలు ఆకాంక్ష, భార్గవి, చైతన్య, బ్యాంక్ సిబ్బంది హన్మంతు, సోమన్న, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందచేత



**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన తలారి స్వామి అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి స్వామి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందచేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పున్నా వెంకటేష్, నాయకులు ఎడ్ల నరేందర్‌రెడ్డి, పిట్ట మహేందర్‌రెడ్డి, నకిరేకంటి ఎల్లయ్య, జినుక శాంతిశేఖర్, కర్రె రమేష్, పినికెసి గోపాల్‌రెడ్డి, ఎడ్ల మల్లారెడ్డి, కంతాల నర్సిరెడ్డి, పాశం సతీష్‌రెడ్డిలు ఉన్నారు.

## ఎండి జహంగీర్‌ను భారీ మెజారిటీతో గెలిపించండి

**ప్రజాపక్షం/మోటకొండూర్:** జీవితాంతం పేద ప్రజల సమస్యల కోసం, ప్రజల హక్కుల సాధన కోసం అనేక ప్రజా ఉద్యమాలను నడిపిన ప్రజా ఉద్యమ నాయకుడు భువనగిరి పార్లమెంటు సిపిఎం పార్టీ అభ్యర్థి కామ్రేడ్ ఎండి. జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ప్రజలంతా ఓటు వేసి గెలిపించాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరు మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు మండల కార్యదర్శి బొలగాని జయరాములు ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని పిట్టలగూడెంలో సిపిఎం పార్టీ శాఖ సమావేశం ఖాళీయ విజయ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ముత్యాలు, పిట్టలగూడెం గ్రామ శాఖ కార్యదర్శి కాలియా గోపాల్ నాయక్, కృష్ణ, మల్లేష్, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## శివాజీకి నివాళులు



**ప్రజాపక్షం/మోత్కూరు:** భరత మాత వీర పుత్రుడు, ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి సందర్భంగా మోత్కూరు శాఖా గ్రంథాలయంలో ఛత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటు కమిటీ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు కోమటి మత్స్య గిరి, బిల్లపాటి గోవర్ధన్ రెడ్డి, కోమటి జనార్ధన్, చోల్లేటి సోమేష్, కోమటి అనిల్, దంతూరి భాను, చిలకమర్రి బాబు చారి, బుంగపట్లా అర్జున్, పట్టూరి భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధ్వజస్థంభం ప్రతిష్ట మహోత్సవానికి విరాళం

**ప్రజాపక్షం/ఆలేరు :** ఆలేరు మండలం గొలనుకొండ గ్రామంలో శంభు లింగేశ్వర స్వామి ధ్వజస్తంభం ప్రతిష్ఠ మహోత్సవానికి మధుల సుష్మ సురేందర్ రెడ్డి బుధవారం రూ.5,116 విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో శివాలయం కమిటీ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# తుర్కపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** తుర్కపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ హనుమంతు కె. జెండగే ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ సందర్భంగా వారు వడదెబ్బ నివారణ భాగంగా గ్రామ స్థాయిలో పనిచేసే ఆశా, ఆరోగ్య సిబ్బందికి ఎంతవరకు అవగాహణ కలిగించారో అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఆశా కార్యకర్త వద్ద 100 ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఏఎన్ఎంబి వద్ద 300 ప్యాకెట్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 500 ప్యాకెట్లు స్టాక్ ఉండేలా చూడాలని వైద్యాధికారిని ఆదేశించారు. ఇంకా స్టాక్ అవసరముంటే జిల్లా స్టోరుకు ఇండెంటు పెట్టి తెప్పించుకోవాలన్నారు. ఓఆర్ఎస్ పాకెట్లు అందరికీ కాకుండా డీహైడ్రేషన్ లక్షణలు ఉన్నవారికి మాత్రమే ఇవ్వాలన్నారు. ప్రజలు బయటకు వెళ్ళే ప్రదేశాలు, ఉపాధి హామీ పనుల ప్రదేశాలలో జిల్లా టీముల సహాయంతో ఎక్కువ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలనని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.పాపారావు, ప్రోగ్రాం అధికారి డా.సుమన్ కళ్యాన్, ఎంపిడిఓ రాజ్యలక్ష్మి, డాక్టర్లు సుదీర్ రెడ్డి, రాహుల్, సిబ్బంది పాల్గొన్నారు.

## మహనీయుల జయంతులు నిర్వహించాలి



**ప్రజాపక్షం/కోదాడ :** ఏప్రిల్ నెలలో జన్మించిన మహనీయుల జయంతి కార్యక్రమాలను జయప్రదం చేయాలని బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా కన్వీనర్ ధూళిపాళ ధనుంజయనాయుడు విజ్ఞప్తి చేశారు.బుధవారం బీసీ సంక్షేమసంఘం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ఇనుగుర్తి వెంకటరమణాచారి,యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి చిలకరాజు శ్రీనుతో కలసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఏప్రిల్ 5న మాజీ ఉపప్రధాని జగ్జీవన్‌రామ్ జయంతి,ఏప్రిల్ 11న జాతిపిత మహాత్మజ్యోతి రావుపూలే, ఏప్రిల్ 14న బి.ఆర్ అంబేద్కర్ జయంతిని జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలు, గ్రామాల్లో ఘనంగా నిర్వహించాలని ఆయన కోరారు. ప్రజలు సేవచేయడం ద్వారానే చరిత్రలో మిగిలిపోతారని మహనీయుల జీవితాలను పరిశీలన చేస్తే అర్థమవుతుందన్నారు. ప్రజాహితమే తమ హితంగా భావించి ఆ మహనీయులు చేసిన త్యాగాలను వారి సేవానిరతిని వారి ఆకుంఠిత దీక్ష వారి త్యాగాలను నేటితరం యువతకు అందించాలన్నారు. భారత ముద్దుబిడ్డలైన జగ్జీవన్‌రామ్, జ్యోతిరావు పూలే, అంబేద్కర్ ఆలోచన విధానాలను అనుసరిస్తూ దేశంలోని ప్రతిఒక్కరు దేశ సమైక్యతకు, సమగ్రతకు అంకితం కావాలని ఆయన కోరారు.

## ఆన్‌లైన్ బ్యాకింగ్ మోసంలో కోదాడ బాధితుడు

### ఓటిపి నెంబర్ ఎంటర్ చేయకుండానే రూ.71,664 నగదు ఖాతా నుండి మాయం



**ప్రజాపక్షం/కోదాడ :** పట్టణానికి చెందిన కల్వగిరి వెంకటేశ్వర్లు ఆన్‌లైన్ బ్యాంకింగ్‌లో తన ప్రమేయం లేకుండానే మోసపోయిన సంఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకా రం ఈ నెల 1వ తేదీన మధ్యాహ్నం తన చరవాణికి ఓటిపి వచ్చిందని ఓటిపి ఎంటర్ చేయకముందే తన ఖాతా నుండి తొలుత రూ.46,993 కట్ అయ్యాయి. వెంటనే పసిగట్టిన వెంకటేశ్వర్లు బ్యాంకుకు వెళ్తుండగా మరో ఓటిపి వచ్చి రూ.4091లు ఖాతా నుండి మాయమయ్యాయి. వెంటనే మరో ఓటిపి వచ్చి ఈసారి రూ.20,900 ఖాతా నుండి కట్ అయినట్లు సమాచా రం వచ్చింది. మొత్తం రూ.71,664లు తన ఖాతా నుండి కట్ అయినట్లు వాపోయాడు. తాను వాడుకున్న డెబిట్‌కార్డుని బ్యాంకు అధికారులకు సమాచారం ఇచ్చి కార్డు బ్లాక్ చేయించినట్లు తెలిపాడు. సైబర్ క్రైమ్ 1930 నెంబర్‌కు కాల్ చేసిన నగదు కట్ అవ డం ఆగిపోలేదని పేర్కొన్నాడు. ఈ విషయంపై దర్యాప్తు చేసి తనకు న్యాయం చేయాలని సైబర్ పోలీసులకు వెంకటేశ్వర్లు వేడుకుంటున్నాడు.

# లక్ష్యసాధనతోనే విజయం సాధ్యం



**ప్రజాపక్షం/నేరేడుచర్ల :** లక్ష్యసాధనతోనే విజయం సాధ్యమవుతుందని శ్రీఅంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపల్ అలక సైదిరెడ్డి అన్నారు.15 ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన పాఠశాల పూ ర్వ విద్యార్థి రమావత్ మధుసూదన్‌ను పాఠశాలలో ఆ యన బుధవారం శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా సైదిరెడ్డి చిన్ననాటి నుండి పట్టుదల,క్రమశిక్షణ, కృషితో ఏదైనా సాధించవచ్చన్నారు.ప్రతి విద్యార్థి మధుసూదన్‌ను ఆదర్శంగా తీసుకుని ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు సాధించి జీవితంలో స్థిరపడాలన్నారు. అనంతరం రమావత్ మధుసూదన్ మాట్లాడుతూ పాఠశాలలో నేర్పిన క్రమశిక్షణ చదువు తాను ఎంతటి లక్ష్యాన్ని అయినా సాధించడానికి దోహదపడిందన్నారు. ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రుల,ఉపాధ్యాయుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా లక్ష్య సాధన కోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జానకిరాములు, జనార్ధన్, నాగప్రసాద్,యాకూబ్, ఆదినారాయణ, రా ము, రవీందర్‌రెడ్డి,సతీష్,శ్రీనివాసరెడ్డి,ప్రసాద్,నాగరాజు, నాగేంద్రబాబు, నాగలక్ష్మీ ,సత్య,సుజాత,అనిత, వీణ, కవిత,స్వప్న,నర్మదా, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/భువనగిరి :** భువనగిరి పట్టణంలో అర్బన్ కాలనీ 1వ వార్డ్ కీ చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాలనీ పెద్ద మనిషి గోనేపల్లి మల్లేష్ గుండె పోటుతో ఆకస్మికంగా బుధవారం మృతి చెందాడు. ఈ మేరకు మాజీ కౌన్సిలర్, జిల్లా గ్రంధాలయం డైరెక్టర్, పోలిశెట్టి ఫౌండేషన్ చైర్మన్ పోలిశెట్టి అనిల్ కుమార్ మృతదేహం పై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతుని కుటుంబ సభ్యులకు పోలిశెట్టి ఫౌండేషన్ ద్వారా రూ.10,000ల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలిశెట్టి సతీష్, కలకొండ శ్రీధర్, సాయి, అభినెయ్, చెందు, నారాయణ, భద్రి, బాలు, శివ తదితరులు పాల్గొన్నారు.

## భిక్షమయ్యగౌడ్ జీవితం ఆదర్శనీయం



**ప్రజాపక్షం/నేరేడుచర్ల :** దిండిగాల భిక్షమయ్యగౌడ్ జీవితం ఆద్యంతం ఆదర్శనీయమని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయనాయుడు అన్నారు.బుధవారం మండలంలోని యల్లారం గ్రామంలో భిక్షమయ్యగౌడ్ సంతాప సభలో ఆయన పాల్గొని భిక్షమయ్యగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ సంఘ సభ్యుల సమస్యల పరిష్కారం కోసం కృషిచేసిన మహోన్నత వ్యక్తి అన్నారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు చిలకరాజు శ్రీను, భిక్షమయ్య కుమారులు రవి, పాల్గొన్నారు.

## పల్లె రామిరెడ్డి మృతి బాధకరం

### మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



**ప్రజాపక్షం/మునగాల:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లె రామిరెడ్డి మృతి చాల బాధకరమని నీటిపారుదల శాఖ, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని నారాయణగూడెం గ్రామంలో పల్లె రామిరెడ్డి సంతాప సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. రామిరెడ్డి చిన్న తనం నుండే కాంగ్రెస్ పార్టీలో చురుకైన నాయకుడిగా పనిచేశాడని, ఆనాటి నుండి మృతి చెందిన నాటి వరకు రామిరెడ్డి కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ అందరికి తోడుగా ఉన్నాడని, ఆయన చేసిన అభివృద్ధి కార్యక్రమాలను గుర్తు చేశారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతకుంట్ల లక్ష్మినారాయణరెడ్డి, పందిరి నాగిరెడ్డి, యలక నరేందర్ రెడ్డి, వైస్ ఎంపిపి కొలిశెట్టి బుచ్చిపాపయ్య, వెంకటరెడ్డి, ఉప్పుల జానకిరెడ్డి, వేనేపల్లి వీరబాబు, కాలె సామ్యేలు, ఓరుగంటి రవి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తాటిచెట్టుపై నుండి పడి గీత కార్మికుడు మృతి



**ప్రజాపక్షం/చివ్వెంల:** తాటిచెట్టుపై నుండి పడి గీత కార్మికుడు మృతి చెందిన సంఘటన బుధవారం మండల పరిధిలోని కుడకుడలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కుడకుడ గ్రామానికి చెందిన బూర సోమయ్య (44) తెల్లవారుజామున తాటిచెట్టుపై నుండి ప్రమాదవశాత్తు జారీ పడిపోయినట్లు తెలిపారు. స్థానికులు వెంటనే సోమయ్యను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం హైద్రాబాద్‌కు తరలిస్తుండగా హయత్‌నగర్ సమీపంలో మృతి చెందారు. మృతునికి ఇద్దరు కుమారులు, భార్య ఉన్నారు. మృతుని కుమారుడు మహేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బి వెంకటరెడ్డి తెలిపారు.

# మంచి చేయడమే అన్ని మతాల సారం



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** మంచి చేయడమే అన్ని మతాల సారం అని దేవరకొండ మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా అన్నారు. బుధవారం సాయంత్రం మండల కేంద్రంలోని సాయి కృప ఫంక్షన్ హాల్‌లో జెడ్పిటిసి సలహాదారుడు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు పసునూరి యుగేందర్‌రెడ్డి రంజాన్ సందర్భంగా మండల ముస్లీం సోదరులకు ఇచ్చిన ఇఫ్తార్ విందులో ఆలంపల్లి నర్సింహా పాల్గొని మాట్లాడారు. మాజీ మునిసిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్ మాట్లాడుతూ రంజాన్ సందర్భంగా దేవరకొండ ఎంఎల్‌ఏ బాలునాయక్‌కు మంత్రి పదవి రావాలని ముస్లీం సోదరులందరూ అల్లాను ప్రార్థించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఎంపిపి నల్లగాసు జాన్‌యాదవ్, తిరందాసు కృష్ణయ్య, మాజీ ఎంపిటిసి మాడ్గుల యాదగిరి, వస్కుల కాశయ్య, బొడ్డుపల్లి శంకర్, ముస్లీం మత పెద్దలు నజీరుద్దిన్‌మౌలానా, ఎస్‌కే. నిరంజన్, సలాం, గౌస్‌బాయ్, డా. రసూల్, షకుర్, ముజీబ్, ఖాదర్, బూడిద మల్లేష్‌యాదవ్, ఎలిమినేటి సాయి, జితేందర్, జనార్ధన్, మురళి, జయశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని అమర వీరుల స్థూపం వద్ద బిజి జెఎసి ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య జయంతి కార్యక్రమం ఘనంగా నివాళులర్పిస్తూ బిసి జెఎసి డివిజన్ యాదవ సం ఘం కార్యదర్శి చేగొండి మురళీయాదవ్, మలికంటి వెంకటయ్యలు మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య భూమికోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొముయ్య జయంతి సందర్భంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ జేఏసీ కో కన్వీనర్ దాసరాజు జయరాజు, సుధాకర్, చారి, సురేష్, గంగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ అసెంబ్లీ బిజెపి కన్వీనర్ పదవికి రతన్‌సింగ్ రాజీనామా



**ప్రజాపక్షం/ మిర్యాల-గూడ :** బిజెపి మిర్యాలగూడ అసెంబ్లీ కన్వీనర్ పదవికి బానోతు రతన్ సింగ్ రాజీనామా పత్రాన్ని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి సమర్పించినట్లు బుధవారం తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నియోజకవర్గం నుంచి పోటీ చేసిన అభ్యర్థి పనితీరు వల్ల నష్టపోయామని, పార్లమెంట్ ఎన్నికల్లో నష్టం జరిగే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. ఎంఎల్‌ఏ అభ్యర్థి, ప్రబారి విధులను నిర్వహించలేదని, ఆటంకం కలిగించారని ఆరోపించారు. వారి వల్ల పార్టీ బలహీనపడిందన్నారు. పార్టీకి న్యాయం చేయలేకపోతున్నానని అన్నారు.

# విద్య తోనే భవిష్యత్తు

## విద్య కోసం దరిపల్లి సేవలు వెల కట్టలేనివి వాత్సల్య విద్యాసంస్థల చైర్మన్ దరిపల్లి



**ప్రజాపక్షం/యాదాద్రి భువనగిరి ప్రతినిధి:** విద్య తోనే విద్యార్థులకు భవిష్యత్తు అని అందరికీ విద్య అందాలనే లక్ష్యంతో విద్య కొరకు దరిపల్లి అనంత రాములు సేవలు వెలకట్ట లేనివని వాత్సల్య విద్యాసంస్థల చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్, కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్‌లు అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా అనంతారం పరిధిలో ఉన్న వాత్సల్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ వార్షికోత్సవ సంబరాలు, స్వర్గీయ దరిపల్లి అనంత రాములు జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ముందుగా స్వర్గీయ దరిపల్లి అనంతరాములు జయంతి ఉత్సవాల సందర్భంగా అతని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ వాత్సల్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ టెక్నాలజీ ఫౌండర్ దరిపల్లి అనంతరాములు జీవిత చరిత్ర ,తను చేసిన కృషిని, విద్యాసంస్థలను నెలకొల్పడంలో తను చూపిన చొరవని విద్యార్థులకు వివరించారు.ఎందరో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో సఫలీకృతులయ్యారని, దేశ విదేశాలలో మరియు ప్రభుత్వ , ప్రభుత్వేతర స్వయం ఉపా ధి కల్పనకు తీసుకున్న చొరవ ఎంతో ఆదర్శనీయమని కొ నియాడారు. కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ నేడు దరిపల్లి అనంత రాములు భౌతికంగా మన మధ్య లేకున్నా వారి ఆశయాలు విద్యార్థిని విద్యార్థుల రూపంలో ఎప్పటికీ నిరంతరం ఊపిరి పోసుకునే ఉంటాయి అని అన్నారు. క్యాంపస్ ఇంటర్వ్యూలో మన వాత్సల్య కళాశాల విద్యార్థులకు వంద శాతం ఉద్యోగాల కల్పనకు కృ షి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వాత్సల్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ సురేష్, ఫార్మసీ ప్రిన్సిపల్ జిలకర సురేష్ మెకానికల్ డిపార్ట్మెంట్ హెడ్ ఆఫ్‌ద డిపార్ట్మెంట్ బద్దిగం వెంకటేశ్వర రెడ్డి, మధిర పరమేశ్వరి, సివిల్ డిపార్ట్మెంట్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ అర్జున్, రాణా ప్రతాప్, కంప్యూటర్ సైన్స్ డిపార్ట్మెంట్ కరుణాకర్, రాజు , ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ కొంక రేఖ, తదితరులు అలరించారు.

# నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడింది

## సిపిఐ(ఎం) పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్




**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** గత పాలక ప్రభుత్వాల దివాలాకోరు విధానాల వల్ల భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం నిర్లక్ష్యానికి గురై అభివృద్ధిలో వెనుకబడిందని సిపిఎం పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం పట్టణ కేంద్రంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఓట్లు వేసి పార్లమెంట్ సభ్యుడిగా అధికారమనే ఆయుధం ఇస్తే భువనగిరి నియోజకవర్గం ప్రజలకు మరింతగా సేవ చేయడానికి కృషి చేస్తానన్నారు. ఓటర్లు విజ్ఞతతో ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నరసింహ, రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు, మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, ప్రసాదం విష్ణు మంచాల మధు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి




**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు లావుడీయ రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం మహాసభ నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ చదువు అనేది అంగట్లో సరుకుగా మారిందనీ రాష్ట్రవ్యాప్తంగా రూ.7200 కోట్లు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్ ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పెంచిన మెస్ కాస్మోటిక్ ఛార్జీలను వెంటనే అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు పరమేష్ సాయినాథ్, మాజీ జిల్లా కమిటీ సభ్యులు మంచర్ల మధు, నాయకులు అజయ్, నందు, ప్రసాద్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలలో పాల్గొన్న యెల్లంల సంజీవరెడ్డి



**ప్రజాపక్షం/మోటకొండూర్:** యాదాద్రి భువనగిరి వీరవెల్లి సన్ రైస్ ఏటీఆర్ కన్వెన్షన్ హాల్లో మోటకొండూరు మండలంలోని మాటూర్‌కు చెందిన చీరుగురి శ్రీకాంత్ రెడ్డి వివాహ వేడుకలో, ముత్తిరెడ్డిగూడెం లక్ష్మి చంద్ర గార్డెన్‌లో బొబ్బల భరత్ రెడ్డి వివాహ వేడుకలో, మండల కేంద్రానికి చెందిన ఉప్పలంచి సుదాకర్ గుప్తా మనుమరాలు వివాహం హైదరాబాద్ బోయిన్ పల్లిలోని ఎంఎన్ఆర్ గార్డెన్స్‌లో జరుగగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యెల్లంల రెడ్డి పాల్గొని నూతన వధువారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి నెమ్మని సుబ్రహ్మణ్యం, సిరాబోయిన మల్లేష్ యాదవ్, మోటకొండూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొట్ల నర్సింగ రావు, ఉప్పలంచి శంకర్ గుప్త, గంగరాజు కార్తీక్, వడ్డేబోయిన రాజశేఖర్, చందేపల్లి గ్రామశాఖ అధ్యక్షులు గంగరాజు సాగర్, ఉపాధ్యక్షులు బొట్ల నగేష్,చాడ మాజీ ఉపసర్పంచ్ బెజ్జంకి మహేందర్ రెడ్డి , జిల్లా మీడియా కోఆర్డినేటర్ ఏకు సంతోష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏనుగుతల సిద్ధులు,ఎంపల్ల ఎల్లారెడ్డి, బద్దం సమ్మిరెడ్డి,ఎన్నె దయాకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# రసాయశాస్త్ర విభాగంలో కూడా అత్యుత్తమ ఉద్యోగ అవకాశాలు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ :** రసాయనశాస్త్ర విభాగంలో కూడా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని మహాత్మగాంధీ యూనివర్సిటీ రసాయనశాస్త్ర విభాగ అధ్యాపకుడు దోమల రమేష్ అన్నారు. బుధవారం విజేత కళాశాల సెమినార్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రసాయన శాస్త్ర విభాగ విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు ఎలా అందిపుచ్చుకోవాలో వివరించారు. అదేవిధంగా కళాశాల ప్రిన్సిపాల్ తెడ్ల ధనుంజయ మాట్లాడుతూ మహాత్మగాంధీ యూనివర్సిటీ ద్వారా విద్యార్థులకు అందచేస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాసచారి, జ్యోతి, స్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.

# బూర నర్సయ్య గెలుపునకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** బిజెపి నాయకులు, కార్యకర్తలంతా భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపు కోసం పని చేయాలని పార్లమెంట్ సోషల్ మీడియా కో కన్వీనర్, లాబర్థి సంపర్క్ అభియాన్ మండల కన్వీనర్ గాడిపల్లి ఉదయ్ కుమార్ అన్నారు. లాబర్థి సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని మొదుగుబావి గూడెం, టిరేపాక గ్రామాలలో ఫిర్ ఏక్ భార్ మోదీ సర్కార్ నినాదంతో కేంద్ర ప్రభుత్వం ద్వారా వివిధ పథకాలలో లబ్దిపొందిన లబ్దిదారులను కలిసి పువ్వు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికల కోసం బూత్ స్థాయి నుంచే పక్కా ప్రణాళికతో పనిచేసి భువనగిరి పార్లమెంట్‌లో మెజార్టీ సాధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువ మోర్చ రాష్ట్ర నాయకులు మజ్జిగ నరేష్, నాయకులు బండి ఉప్పలయ్య గౌడ్, యువ మోర్చ నాయకులు పిక్క పరుషరాములు, చింతల నవీన్, జిగరి అశోక్, కట్టేకొల నరేష్, బూత్ అధ్యక్షులు బబ్బురి వీరాస్వామి గౌడ్, మహిళ మోర్చ నాయకురాలు ఎడ్ల అనిత సత్తిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు విలువైనది




**ప్రజాపక్షం/ చౌటుప్పల్:** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా విలువైందని చౌటుప్పల్ తహసిల్దార్ ఎస్.హరికృష్ణ అన్నారు. చౌటుప్పల్‌లోని నలంద డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో బుధవారం ఓటు హక్కు వినియోగం, మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని కాపాడడంలో ఓటు హక్కుకు చాలా ప్రాధాన్యత ఉందని తెలిపారు. ఓటు హక్కు వినియోగించడం పై యువత అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఓటు హక్కుపై ప్రభుత్వాలు అనేక అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. యువత ఓటు హక్కును వినియోగించుకొని మిగతా ప్రజలు కూడా వినియోగించుకునేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ యూనిట్ మద్దిలేటి, నలంద డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ఎన్.రాజశేఖర్, ప్రిన్సిపల్ పి.విష్ణు కు మార్, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కట్టెల లింగస్వామి, డైరెక్టర్లు శ్రీనివాస్, దుర్గయ్య, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సర్వసభ్య సమావేశం

**ప్రజాపక్షం/డిండి :** డిండి మండల సర్వసభ్య సమావేశం గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి మాధవరం సునిత జనార్ధన్‌రావు అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని ఎంపిడిఒ డానియల్ తెలిపారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

## ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేయాలి : డిపిఎం



**ప్రజాపక్షం/శాలిగౌరారం :** ధాన్యం కొనుగోళ్ల కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేయాలని డిపిఎం మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం శాలిగౌరారం మండల పరిధిలోని ఆకారం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లాలో ఐకెపి ఆధ్వర్యంలో 175 ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రైతులను గుర్తించేందుకు ఐరిష్ కెమెరాను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే తూకం వేసి లారీల ద్వారా లిఫ్ట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం జానకి, మార్కెటింగ్ సిఆర్‌పి శాంత, సిసి బాలు, బిపికె గీత, ఇంద్రకంటి పద్మ , రైతులు పాల్గొన్నారు.

## అధిక ధరలకు ఎరువులు విక్రయించొద్దు



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** అధిక ధరలకు ఎరువులు విక్రయించరాదని జిల్లా వ్యవసాయ అధికారి పాల్వాయి శ్రవణ్‌కుమార్ ఫర్టిలైజర్ దుకాణ యజమానులకు సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని శ్రీరామ ఫర్టిలైజర్, మణి ఫర్టిలైజర్, దివ్య ట్రెడర్స్, మన గ్రోమోర్ సెంటర్, రైతు సేవా సహకార సంఘంలను ఆయన తనిఖీ చేశారు. ఈ పాస్ యంత్రంలో గల ఎరువుల స్టాక్ వివరాలు, గోదాంలో ఉన్న ఎరువుల స్టాక్ వివరాలతో సరిపోల్చి తనిఖీ చేశారు. ఈ పాస్ యంత్రం ద్వారా మాత్రమే రైతులకు ఎరువులు విక్రయించాలని డీలర్లకు సూచించారు. ఖరీఫ్ సీజన్‌కు సరిపడు ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలని అన్నారు. ఆయన వెంట ఎడిఎ ఆర్. శ్రీలక్ష్మి , ఎఒ వెంకన్న ఉన్నారు.

## కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** మండలంలో డిరాపాక, ధర్మారం, కోటమర్తి, చౌల్లరామారం గ్రామాల్లో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏపిఎం వెంకటేశ్వర్లు బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిసిలు ప్రసాద్, యాదయ్య, మహిళా సమాఖ్య సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జరుగుతున్న నాటికల పండుగ



**ప్రజాపక్షం-/ మిర్యాలగూడ:** మినీ రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ, మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం సంయుక్తంగా నిర్వహించే పద్య, పౌరాణిక, సాంఘీక నందిని నాటకోత్సవాలు బుధవారం నాలుగవ రోజు ఘనంగా కొనసాగాయి. అష్టవధాని, విశ్రాంత ఆంగ్ల ఉపాధ్యాయుడు కాటేపల్లి లక్ష్మీనరసింహామూర్తి, సీనియర్ రంగస్థల నటుడు గుంటి పిచ్చయ్య, కాంగ్రెస్ నాయకుడు జానకిరాంరెడ్డిలు ముఖ్య అతిధులుగా హాజరై నాటకాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిటీ కార్యదర్శి పులి కృష్ణమూర్తిశర్మ మాట్లాడుతూ ఎంతో వ్యయ ప్రయాసలకు లోనై నందిని నాటకోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని, నాటకోత్సవాలకు సహకరించిన వారికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. నేడు నాటకోత్సవాల ముగింపు సందర్భంగా ప్రేక్షకులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. శ్రీస్వామి అయ్యప్ప పద్య నాటిక, శిధిల జీవితం అనే సాంఘీక నాటిక, మాధవవర్మ పద్య నాటికలు ప్రేక్షకులను అలరించాయి. అనంతరం కమిటీ సభ్యులు కళాకారులకు ప్రశంసాపత్రాలు, నగదును అందచేసి అభినందించారు. కార్యక్రమంలో మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం వ్యవస్థాపక అధ్యక్షుడు తడకమళ్ల రామచంద్రరావు, అధ్యక్ష, కార్యదర్శులు భుజంగరావు, పులి కృష్ణమూర్తిశర్మ, కోశాదికారి పులాభట్ల లక్ష్మీ నారాయణశర్మ, సభ్యులు చంద్రశేఖర్‌రావు, జానకిరామశర్మ, ఇనాయతుల్లా, దుర్గి శ్రీనివాస్‌శర్మ, రామావతారం, మామిడాల ఉపేందర్, బాబురావు, బాపనయ్య, రాఘవయ్య, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/మోటకొండూర్:** మోటకొండూరు మండలంలోని కదిరేనిగూడెంలో ఇటీవల రాంపల్లి భూపాల్ కుమార్తె పావని మరణించడంతో వారి కుటుంబ సభ్యులను ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యెల్లంల సంజీవరెడ్డి పరామర్శించి రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కదిరేనిగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పైళ్ల గణపతి రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పైళ్ల మల్లారెడ్డి, సీనియర్ నాయకులు పైళ్ల విఠల్ రెడ్డి, చాడ ఉపసర్పంచ్ బెజ్జంకి మహేందర్ రెడ్డి, జిల్లా మీడియా కోఆర్డినేటర్ ఏకు సంతోష్ రెడ్డి, ఎంపల్ల ఎల్లారెడ్డి, మాజీ వార్డు సభ్యులు రాంపల్లి కృష్ణ కుమార్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శిగా మహేష్, అమరెందర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సొంటెం సోమన్న నాలుగో వర్ధంతి

**ప్రజాపక్షం/ఆలేరు :** ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సొంటెం సోమన్న నాలుగో వర్ధంతి బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సోమన్న కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సోమన్న సతీమణి కవిత ఎంపీపీ అశోక్, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు విజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చాడ రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్, యూత్ అధ్యక్షులు మహేష్, నాయకులు కాటమరాజు కర్ణాకర్, అమృతం బాలరాజు, రాజశేఖర్, గాదె సోమిరెడ్డి, తుంగ కుమార్, మైసయ్య, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలు





**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** తెలంగాణ రైతాంగ పోరాట తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్య కురుమ 97వ జయంతి సందర్భంగా భువనగిరి మండలం తాజ్‌పూర్ గ్రామంలొ గ్రామ కురుమ సంఘం అధ్యక్షులు ర్యాకల శ్రీనివాస్ కురుమ ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళర్పించారు. ఈ సందర్భంగా కురుమ సంఘం అధ్యక్షులు ర్యాకల శ్రీనివాస్ కురుమ మాట్లాడుతూ 17 ఏళ్ల చిరుప్రయంలోనే గడీల పాలనకు వ్యతిరేకంగా నిజాంరక్కసి మూకలకు వ్యతిరేకంగా పోరాడి అమరుడైన ఘన చరిత్ర దొడ్డి కొమురయ్యదని అన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలొ వరిగంటి రమేష్ గౌడ్, రాంపల్లి అరుణ్ కుమార్, పల్లెపాటి రామస్వామి, పండుగ కిరణ్, సోమన నగేష్, బొమ్మరపు బాలరాజ్, ఎస్ కే యాకూబ్, ఎస్‌కే హైమత్, ఉడుత రాజు, దేవునూరి బాలయ్య, భాస్కర్, ఎడమైన భాస్కర్, సోమన బాలయ్య, ర్యకాల నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

### సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రంలో

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రంలో కురుమ యువ చైతన్య సమితి ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య 97వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కోదూరు అశోక్ కురుమ, ఉపాధ్యక్షులు బర్ల నరసింహ కురుమ, సలహాదారులు నీళ్ల జంగయ్య కురుమ, సత్తయ్య కురుమ తదితరులు పాల్గొన్నారు.

### బీబీనగర్ మండలంలో

తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని బీబీనగర్ మండలంలో దొడ్డి కొమురయ్య ఉత్సవ కమిటీ అధ్యక్షులు సోమ రమేష్ కురుమ తెలిపారు. బుధవారం ఆయన 97వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జానా సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి గోదే శ్రీశైలం, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ చీరఐల య్య, నాయకులు వీరబోయిన లక్ష్మి నారాయణ, పర్వత శ్రీశైలం, నరహరి తదితరులు పాల్గొన్నారు.



## పంటలు ఎండిపోయిన రైతులను ఆదుకోవాలి



**ప్రజాపక్షం/కనగల్ (నల్లగొండ టౌన్ ) :** భూగర్భ జలాలు అడుగంటిపోయి పంటలు ఎండిపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని బిజెపి అసెంబ్లీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, నల్లగొండ ఎంపి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి డిమాండ్ చేశారు. మండల పరిధిలోని చర్లగౌరారం గ్రామంలో నిమ్మల సత్తిరెడ్డి 5 ఎకరాల భూమిలో వరి పంట బోరు నీరు అడుగంటిపోవడంతో ఎండిపోవడం జరిగింది. ఎండిపోయిన వరి పొలాలను బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, కిసాన్ మోర్చ జాతీయ నాయకులు గోలి మధుసూదన్‌రెడ్డిలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల పొలాలు సాగునీరు లేక బోర్లు అడుగంటిపోయి పొట్టకు వచ్చే దశలోనే ఎండిపోవడంతో రైతులు దీన స్థితిలో ఉన్నారని, వరిపంట సాగుకోసం తెచ్చిన అప్పులు తీర్చలేక ఆందోళనలో ఉన్నారని అలాంటి రైతులకు ప్రభుత్వం భరోసా ఇవ్వాల్సిందిపోయి కనీసం పరామర్శించకపోవడం దురదృష్టకరమన్నారు. ఎండిపోయిన వరి పంట పొలాలను క్షేత్రస్థాయిలో సర్వే చేసి రైతులకు ఎకరానికి 25 వేల రూపాయల చొప్పున నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పోతెపాక లింగస్వామి, సీతారాంరెడ్డి, గడ్డం వెంకటరెడ్డి, పులకరం బిక్షం, తిరందాసు కనకయ్య, నిమ్మల సుధాకర్‌రెడ్డి, రాఖీ తదితరులున్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలు కల్పిస్తాం: ఎంఎల్‌ఎ

**ప్రజాపక్షం/దేవరకొండ :** ప్రభుత్వ విద్యా, పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అందులో భాగంగానే అమ్మ ఆదర్శ పాఠశాల పథకం ద్వారా ప్రభుత్వం పాఠశాలలో మౌలిక సదుపాయాలతో పాటు పెండింగ్ పనులను చేసేందుకు ప్రభుత్వం నిధులు కేటాయించడం జరిగిందని దేవరకొండ ఎంఎల్‌ఎ బాలునాయక్ అన్నారు. బుధవారం ఎంఎల్‌ఎ క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి విద్యార్థిని, విద్యార్థుల కోసం అమ్మ ఆదర్శ పాఠశాల పథకం ద్వారా పాఠశాలలో ఉన్న పెండింగ్ పనుల కోసం నియోజకవర్గంలోని అని పాఠశాలకు రూ.11 కోట్ల మంజూరు చేయడం జరిగిందన్నారు. మహిళా సాధికారతకై మహిళా సంఘాల అధ్యక్షులతో పనులు చేయించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో మంచి నీటి సమస్య తీర్చేందుకు ఎంఎల్‌ఎ (ఎస్డీఎఫ్) నిధుల ద్వారా రూ. 5కోట్లు అందించడం జరిగిందని, ఫ్లోడ్ ఫండ్ ద్వారా మరో రూ.1.30లక్షల ప్రభుత్వం అందించనుందని అన్నారు. ఇప్పటికే గ్రామాల్లో అధికార యంత్రాంగాని అప్రమత్తం చేశామని అన్నారు. ఈ సమావేశంలో చందంపేట జెడ్పిటిసి బుజ్జి, పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్, పిఎసిఎస్ చైర్మన్ శ్రీశైలం, నాయకులు వెంకటేశ్వర్లు, లక్పతి, నరేందర్‌రావు, పాలెంక పాల్గొన్నారు.

## 13 మంది బైండోవర్

**ప్రజాపక్షం/చందంపేట :** నల్గొండ జిల్లా చందంపేట మండల వ్యాప్తంగా గత వారం రోజుల నుండి మండల పరిధిలోని పలు గ్రామాలలో పోలీస్, ఎక్సైజ్ శాఖ అధికారులు గుడుంబా, బెల్ట్ షాపులపై దాడులు చేసిన నేపథ్యంలో బుధవారం మండల తహశీల్దార్ శ్రీనివాసులు 13 మందిని బైండోవర్ కేసులు నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ గ్రామాలలో గుడుంబా అమ్మకం వలన ఎంతో మంది ప్రాణాలు కొల్పోతున్నారని గుడుంబా బట్టిలపై దాడులు నిర్వహించడం జరుగుతుందని అనుమతులు లేనిదే బెల్ట్ షాపులు నిర్వహించరాదని ఆయన తెలిపారు.

